# కొత్త చెప్పులు



యస్. సుగుణాదేవి

ఆ రోజు తెల్లవారు జామున అయిదు గంటలకే మావారు లేచి నన్ను నిద్రలేపారు వాకింగ్ వెళ్దాం పదమంటూ. నాకు ఆశ్చర్యమయింది. కొన్నాళ్ళుగా వాకింగ్ వెళ్దాం రమ్మని ఎంత అడిగినా రానని బద్ధకించి మొండికెత్తేవారు ఈ రోజు తనంతట తనే వాక్ కి పోదామంటున్నారు ఏమిటా అనుకు

'ఏమిటి విశేషం' అన్నాను.

'ఏమీలేదు. నీకు మార్నింగ్ వాక్ అంటే ఇష్టంకదా వెళ్దామనీ.. వెళ్దాం' అన్నారు. సరే. మంచిదే! ఏమో, ఈ రోజు ఈ మూడ్‌లో వున్నారు అనుకుంటూ లేచి పళ్ళు తోముకు తలుపు లాక్ చేసేటప్పటికే వారు కుక్కతో సహా బయట నిలబడి వున్నారు.

ఎప్పుడైనా మేము వాకింగ్‌కి బయలు దేరితే ఎలా పసికడుతుందో మాకంటే ముందు బయలుదేరుతుంది మా కుక్క జానీ. అలా అలవాటై ఒక్కోప్పుడు పొద్దున్నే లేచి తలుపు తీయగానే వాక్‌కు వెళ్దాం రమ్మని పేచీపెట్టి మహా విసిగిస్తూంటుంది అది. నేను వాక్‌కు రమ్మంటే బద్ధకించే మావారు జానీకోసం పాపం తప్పనిసరిగా మార్నింగ్‌వాక్‌కు వెళ్తూంటాడు అప్పుడప్పుడూ.

అలా బయలుదేరి గేటుదాటి రెండడుగులు వేసానో లేదో కిర్ కిర్ మని శబ్దం వినబడుతోంది. ఎక్కడినుంచా ఈ శబ్దం అని అటూ ఇటూ చూస్తున్నాను మరో నాలుగడుగులు వేసేటప్పటికి అది మా వారి బూట్లచప్పుడని అర్ధమయింది.

ఇంకా తెల్లవారలేదు. చలిగావుండి రోడ్డు మీదజనం అట్టేలేరు. ఆ నిశ్శబ్దంలో కిర్ కిర్ మనే ఈ శబ్దం తమాషాగా స్పష్టంగా వింత సంగీతంలా వుంది.

'ఏమిటండీ ఈ శబ్దం?' అన్నాను.

నవ్వి ఊరుకున్నారు మావారు. ఇంతలో మా జానీ మాకెదురుగా నిలబడి మావారి బూట్లవంక మావంకా మార్చిమార్చిచూస్తూ అరవటం మొదలుపెట్టింది. ఈ కిర్రుబూట్ల శబ్దం దానికి కొత్తగా వింతగా వుంది ఒకటే మొరగటం అది.

"ఏయ్! నోరుమూసుకో!" అని జానీని

**"కొందరికి కోరిన కోర్కెలు తీరడం కూడా ఓ శాపంగానే పరిణమిస్తుంది. కోరిక తీరిన సంతోషం పొందకుండా అనుక్షణం బాధించే ఆ కోరిక తీరడమనేది లేకుండా వుంటేనే ఎంతో బాగుండేది అనుకొనే సందర్భాలూ ఉంటాయి."**

కోప్పడుతున్నారు మావారు. ఇదంతా చూస్తుంటే నవ్వాగడంలేదు నాకు. ఇప్పుడేమొ నాకు తెలియదుగాని నాచిన్నప్పుడు పల్లెటూళ్ళలో కిర్రుచెప్పుల ఫాషన్ ఉండేది కిర్రు చెప్పులతో హుందాగా పొలంగట్ల వెంటనడిచే రైతుచెప్పుల శబ్దానికి గజగజలాడుతూ పాములు కలుగుల్లో దూరినట్లు ఒక కవిగారి సమస్యా పూరణపద్యం కూడా వున్నట్లుగుర్తు.

ఓల్డీజ్ గోల్డ్ అని ప్రస్తుతం ఆడవాళ్ళకు పాతకాలపు చీరలు, నగలుమీద మోజు తిరిగి ఫాషన్ రూపంతో వాడుతున్నట్లే మగవాళ్ళకు పాతకాలపు కిర్రు-చెప్పులు మళ్ళీ కొత్త ఫాషనైనాయా అనుకున్నాను.

కిజ్ కిజ్ మనే బూట్ల వింత సంగీతానికి తోడు లెఫ్ట్ రైట్ లెఫ్ట్ రైట్ అని డ్రిల్లు చేస్తున్నట్లున్న నడక, జానీ అరుపులతో సాగుతోంది మా మార్నింగ్ వాక్.

'కొత్త బూట్లాండీ ఇవి' అన్నాను కల.

అప్పుడు చెప్పారు. అయిదారు నెలల ం వాళ్ళాఫీసులో లంచ్ టైమ్‌లో సర్లంతా పెరిగే ధరలను గురించి ట్లాడుకుంటూ 'వచ్చే నెల నుండి ర్ బూడ్సుకు ధర బాగా పెంచబో న్నారు అని అనుకున్నారుట. అప్పుడు వారి దృష్టి షూస్‌మీదికి పోయిందట. లా కాలంగా కొత్త షూస్ తీసుకుందా ని అశ్రద్ధ చేస్తున్నారు. ఇక ఆ రోజా ప్పక కొనాలని తీర్మానించుకున్నారు, యంత్రం ఆఫీసునుండి వస్తూనే బజారు గాం రమ్మన్నారు. ఇద్దరం వెళ్లాం. డు మూడు చోట్ల చూచారు. తనను న్న ధరలో తనకు నచ్చినవి దొరకమ. మరో పెద్ద షాపులోకి వెళ్ళాం. దాపు ఒక గంట వెతికి చివరకు నిగనిగ డే నల్లటి రంగులో చూడ్డానికి బాగానే న్న మోడల్ షూస్ సెలెక్ట్ చేసుకున్నారు. సాధారణంగా ఆయన సెలెక్షన్ బాగానే వుంటుంది. నేనే కాకుండా మా వాళ్ళందరూ కూడా ఆ మాటే అంటారు. అయినా ఎంతటి వారికైనా మోరల్ సపోర్టు కావాలికదా!

'ఎలా వున్నాయి?' అన్నారు.

'బాగానే వున్నాయి తీసుకోండి' అన్నాను.

సరేనని 45 రూపాయలు పేజేసి తీసుకన్నారు. అప్పటికి కొంచెం పాతవైన మరో జత షూస్‌కు చిన్న రిపేర్ చేయించి బాగా పాలిష్ చేయించారు.

సరే ఇంతకాలం ఆ రిపేర్ చేయించిన షూస్‌తోను మరికొన్నిటితోను కాలం గడిచిపోయింది.

ఈ కొత్త సంవత్సరం వచ్చాక కొత్త షూస్ బయటకు తీసి ఆ క్రితం రోజే ఆఫీసుకు వెళుతూ వేసుకున్నారు. పొద్దున్నే వారు ఆఫీసుకు వెళ్ళే తొందరలోను, నా పని తొందరలోను వారి కొత్త


*With the Best Complimen s from :*

**Bombay Tools Supplying Agency (PVT.) Ltd.**

MACHINE SHOP TOOLS P ECISION MEASURING AND INSPECTION INSTRUMENTS AND CUTTING TOOLS


Stockist : JT, BANCO C 1EGA NETCO & OTHER INDEGENOUS PRODUCTS

Green Gates. Opp. Secretariat,
HYDERABAD-500004

Head Office : Bangalore, Ph ne : 38163


Branches : Madras & Cochin.

# ఇసుక భూమిలో సస్యక్షేత్రము



ఇసుక భూములలో నీరు నిలువదు. అంతేకాక, నీటితోపాటు వేసిన ఎరువు కూడ పైరు కందకుండ పోవును. కావున, ఇవి ఇంతవరకు సేద్యయోగ్యములు కావు.

కాని, ఇప్పుడు సిమెంట్ సహాయముతో అట్టి భూములను సస్యశ్యామలము చేయవచ్చును. ఇసుక భూమిపై 5 శాతము సిమెంట్ కలిపిన మట్టిని ఒక పొర వేసి, పెట్టిన నీరు, చల్లిన ఎరువు లోపలికి పోవు పొరపై పరచిన మట్టిలో ఎట్టి పైరైన పండించవచ్చును.




KCP **సిమెంటు** — వ్యవసాయములో ఒక కొత్త అధ్యాయము ప్రారంభించినది.

## ది కె.పి. .ఎమిటెడ్.

వారిచే ప్రకటించబడినది.

ఇతర వివరములకు: ది మెంట్ సర్వీస్‌బ్యూరో
1, ఎల్లామ్స్ రోడ్ ద్రాసు-18, ఫోన్: 445799
వారిని సంప్రదించండి.

SISTAS.KCP.231TE

బూట్ల కిఱ్ శబ్దం ఏదో విన్నానేమోగాని అంతగా పట్టించుకోలేదు నేను. సాయంత్రం కూడా అంతే అయింది. ఆఫీసుకు వెళ్ళాక ఆ ఫ్యాక్టరీ మోతలో ఈ కిఱ్ శబ్దం అంతగా తెలియలేదట. కాని బాస్ పిలిచినప్పుడు మాత్రం ఈ కిఱ్ కిఱ్ అనే బూట్లతో ఎలాగా వెళ్ళేది అని దిగులు పట్టుకుందిట పాపం వీరికి. 'వెధవది ఇంటి దగ్గరే గమనించి వేరే షూస్ వేసుకు వచ్చినా పోయేది. కొత్త సంవత్సరంగదా అని వేసుకునే మోజులో కొత్తవి కాబట్టి నాలుగడుగులు వేసేవరకు కిఱ్ కిఱ్ మన్నా కొంచెం నడిస్తే సర్దుకుంటుంది అనుకున్నాను. ఫ్యాక్టరీ అంతా తిరిగినా ఈ సంగీతం పోలేదే. తెలియక పెళ్ళికెళుతూ పిల్లిని చంకనేసుకు వచ్చినట్లు వేసుకు వచ్చానే వీటిని' అని అనుకుంటూండగానే బాస్ నుండి పిలుపు వచ్చిందట.

'అమ్మ బాబోయ్, అనుకుంటూ బయల్దేరారు. ఎంత నెమ్మదిగా నడిచినా కిఱ్ మనడం మానటం లేదు. అలా అని షూస్ లేకుండా వెళ్ళడం అంతకంటే బాగుండదు, ఏం చెయ్యాలి, వెళ్ళక తప్పదు అనుకుంటూ బాస్ రూంకు వెళ్ళారట, కాని వీరి అదృష్టవశాత్తు బాస్ రేడియోలో క్రికెట్ కామెంట్రీ వింటూండడంవల్ల ఆ శబ్దం వీరికి వరప్రసాదంలా అయిందట. మొత్తంమీద బాస్ వద్ద పని ముగించుకుని బాస్ రేడియో ఆఫ్ చేయకముందే బయటపడి 'అమ్మయ్య అనుకున్నారట.

'అలా అవస్థ పడ్డాను నిన్నంతా ఈ షూస్‌తో. వెధవ ఆ షాపు వాడు 45 రూపాయలు తీసుకుని ఎంత మోసం చేశాడో చూడు, ఎంత న్యూసెన్సుగా వుందో వీటితో. నడిచేకొద్దీ శబ్దం తగ్గుతుందేమోనని చూస్తుంటే ఎంత నడిచినా ఈ కిఱ్ సంగీతం స్థాయి పెరుగుతోందే గాని తగ్గటం లేదు'' అన్నారు.

అప్పుడర్థమయింది నాకు ఆ పుదయం నా మార్నింగ్ వాక్‌మీద దయతలచడం కొత్త షూస్ ఎక్సర్‌సైజ్ కోసమని. ఆయన అవస్థకు ఓ పక్క జాలీ, నవ్వూ; షాపు వాడి మోసానికి కోపం గలిగాయి. మావారు చిన్నతనంలో స్పెషల్‌గా ఆర్డరు చేసి కిఱ్ చెప్పులు కుచ్చులు పెట్టించి కుట్టించుకునే వారట. అవి వచ్చాక జాయింట్సులో నూనె వేసి కొంతసేపు నానబెట్టేవారట. ఇక అప్పుడవి కిఱ్ కిఱ్ మని బ్రహ్మాండంగా శబ్దం చేస్తుంటే ఎంతో సరదాగా వుండేదట వీరికి. అలాంటి కిఱ్ శబ్దం ఇప్పుడు న్యూసెన్సుగా పరిణమించిందంటే ఇదంతా కాలమహిమ, మార్పు కాక మరేమిటి?

ఆ సాయంత్రం క్లబ్బుకు వెళ్ళాం. పార్క్ చేసుకుని లాన్‌లోకి వెళ్తున్నాము ఎవరైనా మాకు దగ్గరగా వస్తుంటే వీరు

*With the Best Complim ıts from :*

Dial : 446278

Cable : THEEBY

## THEEBY Jewellers

D[illegible] ers in :- GOLD JEWELS & DIAMONDS

★

"STAR BAZAAR"
15, Ranganathan Street,
T. Nagar, MADRAS-17

*For Latest Des :ns In Gold Ornaments and Diamond Jewellery*

ఆగి పీరియస్‌గా అక్కడున్న ఏదో
చెట్టును పరీక్షిస్తున్నట్టు చూస్తూ ని బడడం
వారు వెళ్ళగానే మరల వడవడం ఆ కిట్
శబ్దం ఎవరు విని నవ్వుకుంటార ని బాధ
వీరికి. అలా సతమతమవుతున్నా పాపం.
అలా కొంచెం దూరం వెళ్లేటప ికి మా
వారి బాస్‌కూడా అప్పుడే వ స్తున్నారు
క్లబ్‌కు. వీరు "ఇక్కడకూడా ఎ రైనారే
ఆఫీసులో క్రికెట్ కామెంట్రీ నర్మమా
అవి తప్పించుకున్న ఈ షూ శబ్దం
ఇక్కడ ఈయన చెవివి పడక ప్పుదులా
వుందే"అనిచెప్పలేనంత సిగ్గుపడ పన్నారు.
పాపం. ఆయన కారు పార్కు చేసుకు
వచ్చేలోపల మేము హాల్లోకి ళ్లి రాక్
లోని రెండు మేగజైన్సు తీసుక ి హాలు
దాటి వాటినే సీరియస్‌గాచూస్తూ న్‌లోకి
వెళ్లి కూర్చున్నాము. లక్కీ బాస్
మమ్మల్ని చూడలేద. హాల్లోంచి తిన్నగా
పైకి వెళ్లిపోయారాయన. అ మ్మయ్య
అనుకున్నారు మావారు. ఎందుక కీ అంత
బిడియపడతారు, ఇవి లేటెస్టు మోడల్
షూస్ అంటె పోలా అన్నాను తెలివిగా.
అలా ఎవరికైనా చెప్పవచ్చే ు గాని
మా బాస్‌కు మాత్రంకాదు. లే ు ఫాష
న్లన్నీ ఆయన దగ్గరనుండే ఎవరైనా
నేర్చుకోవాలి అన్నారు. ఆ బాస్ రు మళ్ళీ
కిందకు రాకముందే మేము బయల్దేరి
ఇంటికి వచ్చేశాము. సాయంత్ర క్లబ్‌కు
వెళ్లి హాయిగా ఎంజాయ్ చేయలేక
పోయానే ఈ వెధవ కిట్‌షూస్ ల్లి అని
మా వారి దిగులు. 45రూపా లు పోవ
టం అటుంచి పాడు మోతతో చకుండా
పోతోంది. ఈ చీప్ క్వాలిటీ ఎక్కడ
పట్టాడని ఎవరైనా అనుకుంటా మో అని
పిస్తోంది ఈ మోత వింటూంటే అంటూ
వారు చిరాకుపడుతూంటే ఒ కాలంలో
వ్యక్తికి హుందాతనాన్నిచ్చి గ ుంచబడ్డ
కిట్ శబ్దం ఈకాలంలో ే నెస్‌కింద
తయారయింది. ఏమి ఈ ఫాష మహిమ
అనుకున్నాను.
రేపు తీసుకెళ్ళి ఆ షాపు ికి తిరిగి
ఇచ్చేస్తాను. అంటున్నారు తె ుగా "ఈ
కలకాలంలో అంత పిచ్చి డెవడండీ,
ఆరు నెల్లతర్వాత మీకు మా మార్చి
ఇవ్వడానికి, ఇక వాటి విషయ మరిచి
పొండి...."అన్నాను. ఈకాల ో మోసం

చేయలేదు అంటె ఆశ్చర్యపడాలిగాని మోసం చేయడంలోను, మోసగింపబడడం లోను ఆశ్చర్యమేలేదు. అది చాలా కామన్ అయిందిగదా!

ఒక వారం పోయాక మా పైభాగంలో ఆమె ఏదో మాటల సందర్భంలో "ఏమిటి మీ పనివాడికి పండుగకు కొత్త చెప్పులు కొనిచ్చారా," అన్నారు.

లేదే ఏమిటి విషయం! అన్నాను.

ఏమో రోజూ సాయంత్రం మీరు బయటకు వెళ్లాక వాడు కిట్‌మనే కొత్త చెప్పులేసుకుని గేటునుండి షెడ్డువరకు, బంగళా చుట్టూనూ హీరోలా పోజులిస్తూ షికార్లు కొడుతూంటాడు. చెప్పులు కిట్ కిట్ మని మోగుతుంటే ఆ వింత శబ్దం మా పిల్లలకు సరదా పుట్టిస్తోంది బాబోయ్. చప్పట్లు కొడుతూ వాడి చుట్టూ చేరి ఒకటే నవ్వడం వీళ్ళు. ఆ శబ్దం భలే తమాషాగా వుంది మాక్కూడా అలాంటి చెప్పులు కొని పెట్టమని నన్ను వేధిస్తున్నారు" అంటూ చెప్పారావిడ. ఆ సమయంలో మా పని కుర్రాడు బయటకు వెళ్లాడు. తోట మాలిని పిలిచి పని కుర్రాడు రాము కిట్ చెప్పుల కథేమిటని అడిగాను. "అవునమ్మా! అయ్యగారు నిగ నిగలాడే కొత్త బూట్లు వేసుకున్నారు. వాటి మోత కిట్ కిట్ మంటూ భలే గమ్మత్తుగా వుంది. అలాంటి కిట్ కిట్‌మనే చెప్పులు దొరికితే కొనుక్కోవాలి' అన్నాడండి. మొన్న మీరు లీవిచ్చారు కదమ్మా ఆ రోజు బజార్లన్నీ తిరిగి తిరిగి ఎంత చెప్పినా వినకుండా బూట్లయితే బోలెడు ధర చెబుతున్నారని పన్నెండు రూపాయలు పెట్టి మూర్ మార్కెట్ దగ్గర ఎక్కడో నండి కిట్ కిట్ మనే చెప్పులు కొని తెచ్చుకున్నాడండి. వాటిని మీరు చూస్తారేమోనని సిగ్గు, భయం వాడికి. అందుకని మీరు బయటకు వెళ్లాక ఆ కిట్ చెప్పులు వేసుకుని మా అందరి ముందు పెద్ద హీరోలా పోజులుకొడుతూ నడుస్తూంటాడండి" అంటూ తోటమాలి పని కుర్రాడు కిట్ చెప్పుల సరదా గురించి చెప్పాడు. ఓరి పిచ్చి వెధవా అనుకున్నాను. ●

